నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

రేచినిలో తనిఖీ చేస్తున్న ఎస్ఐ కిరణ్‌కుమార్

తాండూర్, మార్చి 8 : నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తాండూర్ ఎస్ఐ డీ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచిని, గోపాల్‌నగర్ తదితర గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో గతంలో నకిలీ విత్తనాల కేసులో పట్టుబడ్డ వ్యక్తుల ఇళ్లల్లో, ఫర్టిలైజర్ దుకాణాలు, గోదాములో శనివారం ఎస్ఐ కిరణ్‌కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు తాండూర్ సీఐ కుమారస్వామి ఆదేశాలతో ఈ తనిఖీలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు అమ్మడం చట్టరీత్యా నేరమని, దీనిపై సమాచారం తెలిస్తే తమకు వెంటనే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

రైతులు మోసపోవద్దు

తనిఖీ చేస్తున్న పోలీసులు

కన్నెపల్లి, మార్చి 8 : రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని భీమిని ఎస్ఐ విజయ్‌కుమార్ సూచించారు. భీమిని మండలంలోని రాంపూర్, తంగళ్లపల్లి గ్రామాల్లో శనివారం పోలీసులు తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న ఇండ్లలో తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్మినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు విక్రయించేందుకు గ్రామాల్లో ఎవరైనా వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసులు పాల్గొన్నారు.

యువకులకు క్రీడా దుస్తులు అందజేత

కోటపల్లి, మార్చి 8 : కోటపల్లి మండలంలోని మల్లంపేటలో పీఎస్‌కే యువసేన ఆధ్వర్యంలో యువకులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. పీఎస్‌కే యువసేన నాయకులు కోమట్ల శ్రీకాంత్, సల్వాల విష్ణువర్ధన్ యాదవ్, గుగులోత్ సమ్మయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాల సదనం భవన నిర్మాణానికి శంకుస్థాపన

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

సీసీసీ నస్పూర్, మార్చి 8: నస్పూర్‌లోని మంచిర్యాల కలెక్టరేట్ సమీపంలో రూ.1.34 కోట్ల నిధులతో నిర్మించనున్న బాల సదనం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో బాలల సంరక్షణ దిశగా ప్రత్యేక దృష్టి సారించి అధికారులు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ భాస్కర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్మిల్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళా దినోత్సవ వేడుకల్లో వక్తలు
- వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలకు సన్మానాలు

హాజీపూర్ : వేడుకల్లో పాల్గొన్న ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

రెబ్బెనలో మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీస్తున్న మహిళలు, నాయకులు

నమస్తే నెట్‌వర్క్, మార్చి 8 : మహిళలు సమాజంలో పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ (టీఎన్జీవో) ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. రామగుండంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మహిళా అధికారులు, సిబ్బందిని అడ్మిన్ డీసీపీ రాజు ఆధ్వర్యంలో సన్మానించారు. మంచిర్యాల ఏసీసీ ఏరియాలో గల డీసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మహిళా సిబ్బందిని శాలువాలతో మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, పట్టణ సీఐ ప్రమోద్ రావు, ఎస్ఐలు, సీఐలు సన్మానించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రామని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళ వాకర్స్ సభ్యులతో నాయకులు కేక్ కట్ చేయించారు. మంచిర్యాల ఆర్టీసీ బస్‌డిపో, రెడ్‌క్రాస్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, శ్రీహర్ష డిగ్రీ కళాశాల, రాష్ట్రోపాధ్యాయ మంచిర్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దండేపల్లితో పాటు రాజుగూడలో మహిళా ఉద్యోగినులను సన్మానించారు. భారత జాతీయ మహిళా సమాఖ్య మంచిర్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో నస్పూర్‌లోని మల్లారెడ్డి ఫంక్షన్ హాలులో వేడుకల్లో భాగంగా మహిళలను నాయకులు సన్మానించారు. లక్షెట్టిపేటలోని పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుళ్లను సీఐ నరేందర్, ఎస్ఐ సతీశ్ సన్మానించారు. ఆర్యవైశ్య భవన్ లో వేడుకల్లో భాగంగా మహిళలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్మాస్ కాంతయ్య, నాయకులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ వేణుచందర్, ఏస్ఐ సంతోష్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బందిని సన్మానించారు. బెల్లంపల్లి పట్టణంలో రిటైర్డ్ ప్రభుత్వ ఎంప్లాయీస్ సంఘం ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగినులను సన్మానించారు. తాండూర్ సర్కిల్ కార్యాలయంలో సీఐ కే కుమారస్వామి ఆధ్వర్యంలో మాదారం ఎస్ఐ సౌజన్యతో పాటు మహిళా పోలీస్ ఉద్యోగినులను సన్మానించారు. కన్నెపల్లిలోని మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహించిన వేడుకలు నిర్వహించారు. మహిళలను సన్మానించారు. కాసిపేట మండలంలోని పెద్దనపల్లి, గట్రావ్‌పల్లిలో ఆరు గ్రామాలు, సోమగూడెం భరత్ కాలనీ, దేవాపూర్‌లో వేడుకలు నిర్వహించారు. చెన్నూర్‌లో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు.

మందమర్రి రూరల్ : పాన్నారంలో వేడుకల్లో పాల్గొన్న ఉపాధి హామీ కూలీలు

పలు పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బంది ఎస్ఐ జీ రాజశేఖర్, రెండవ ఎస్ఐ లలిత ఆధ్వర్యంలో సన్మానించారు. కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్లలోని మహిళా కానిస్టేబుళ్లను చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో సన్మానించారు. భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో ఎస్ఐ కె. శ్వేత, ఎంపీడీవో మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు. మందమర్రి పోలీస్ స్టేషన్‌లోని మహిళా కానిస్టేబుళ్లు సౌజన్య, అశ్విత, హోంగార్డు ఉమ, ఆయా జయమ్మను సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, అడిషనల్ ఎస్ఐ నూనె శ్రీనివాస్ సన్మానించారు. మందమర్రి మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో కేక్‌కట్ చేయించారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 8 : ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి అనంత లక్ష్మి, ఉద్యోగినులను జడ్జి ఎం వీ రమేశ్ సన్మానించారు. ధరణిలో పని చేస్తున్న ఉద్యోగినులను ధరణి జిల్లా కో ఆర్డినేటర్ రాము సన్మానించారు. ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ శారద, అధ్యాపకులు తదితరులు ఉన్నారు. కెరమెరి మండలంలోని జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయినులను అధికారులు సన్మానించారు. రెబ్బెనలో బీఆర్ఎస్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కుందారపు శంకరమ్మ, మండలాధ్యక్షురాలు అన్న పూర్ణ అరుణ, రెబ్బెన మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పీవీ వరలక్ష్మి ఆధ్వర్యంలో మహిళలతో ర్యాలీ తీశారు. కేక్ కట్ చేసి వివిధ రంగాలకు చెందిన 20 మంది మహిళలను సన్మానించారు. రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, రజిత, శిరీష, వినోదను ఎస్ఐ చంద్రశేఖర్ సన్మానించారు. కాగజ్‌నగర్‌లోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పలువురు మహిళలను సన్మానించారు. పట్టణ పోలీసు స్టేషన్‌లో సీఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుళ్లను సన్మానించారు. సర్‌సిల్క్ ఏరియాలోని రామకృష్ణ వివేకానంద సెంటర్‌లో జాగృతి మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు పాల్గొన్నారు. కౌటాల మండలంలోని తలోడి విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లను సీఐ రమేశ్ సన్మానించారు.

ఎల్ఆర్ఎస్ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 8: భూములను రెగ్యులరైజేషన్ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దరఖాస్తు దారులు , సబ్ రిజిస్టర్ రైటర్స్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకొని రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూస్తున్న వారికి 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 31 లోపు అవకాశం ఉందని జిల్లాలోని రెండు మున్సిపాలిటీ పరిధిలో 3529 దరఖాస్తులు రాగా 3102 గుర్తించి ఎల్ ఆర్ ఎస్ కట్టేందుకు లెటర్లు పంపినట్లు తెలిపారు. 335 గ్రామపంచాయతీల్లో 4170 దరఖాస్తులు రాగా 1665 పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 32 మంది ఎల్ఆర్ఎస్ కట్టి పొసిడింగ్‌లు పొందినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి గౌడ్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి యశ్వంత్, అధికారులు , దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

కెరమెరి, మార్చి 8: మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ జాతర సందర్భంగా శనివారం సాయంత్రం నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు చెందినవారితో పాటు మహారాష్ట్రకు సంబంధించిన మల్లయోధులు తరలివచ్చారు. సుమారు రెండు గంటల పాటు కుస్తీ పోటీలు పోటాపోటీగా సాగాయి. రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలను మండల ప్రజలతో పాటు ఆయా మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఆసక్తిగా చూశారు. ప్రతి యేటా నిర్వహించే వేంకటేశ్వర స్వామి జాతరలో కుస్తీ పోటీలు ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాస్‌ల పంపిణీ

కౌటాల, మార్చి 8 : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రంలోని సిద్ధార్థ హెచ్‌పీ గ్యాస్ డీలర్ దుర్గం జానకీ రావు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో గావుడే హన్మంతు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రోత్సాహకం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గణపతి, సీఆర్పీ దేవన్న, ఉపాధ్యాయులున్నారు.

దుండగులను శిక్షించాలి

చింతలమానేపల్లి, మార్చి 8: మండలంలోని డబ్బా గ్రామ పంచాయతీలో గల క్రాస్ రోడ్ వద్ద సమ్మక్క-సారక్క గద్దెల వద్దనున్న జంపన్న గద్దె శుక్రవారం నిప్పంటుకొని దగ్ధమైంది. శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. హిందూ ఆలయాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయన్నారు. గతంలో చింతలమానేపల్లి మండలంలోని కర్జెల్లి ముసలమ్మ గుట్ట శివాలయం తదితర ఆలయాల్లో దాడులు, దొంగతనాలు జరిగాయన్నారు. దుండగులను పట్టుకోవడంతో పోలీస్ యంత్రాంగం విఫలం అయిందని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. జిల్లా పోలీస్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. అనంతరం ఎస్ఐ నరేశ్‌తో మాట్లాడారు. దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు డోకే రామన్న, వరప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని శిక్షించాలి

లక్షెట్టిపేటలో నిరసన తెలుపుతున్న అంబేద్కర్ సంఘం నాయకులు

లక్షెట్టిపేట, మార్చి 8: జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిపై దేశద్రోహం కేసు పెట్టాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, లింగంపల్లి వెంకటేశ్, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేశ్, అలుగునూరి నరేశ్, పట్టణ ఉపాధ్యక్షుడు కండె మొగిలి, గుత్తికొండ శ్రీధర్, అడ్లూరి శివకుమార్, లింగంపల్లి సుధాకర్, దుంపల భాస్కర్, జక్కుల రాజలింగు, కల్లేపల్లి సునీల్, బన్న శ్రీనివాస్, దాసరి రవి, దేవి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

చెన్నూర్ రూరల్, మార్చి 8: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెన్నూర్ సీఐ రవీందర్ అన్నారు. చెన్నూర్ మండలంలోని ఆస్నాద్ గ్రామంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్ఐ సుబ్బారావుతో కలిసి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. మద్యం తాగి వాహనాన్ని నడపడంతో రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. సీసీ కెమెరాల పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన, మూఢనమ్మకాలు, వన్య ప్రాణుల వేటాడడం వంటి పలు అంశాలపై జరిగే నష్టాలను గ్రామస్తులకు సీఐ వివరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

దండేపల్లి, మార్చి8: దండేపల్లి మండలంలోనివెల్గనూర్‌కు చెందిన గడికొప్పుల తిరుపతి పోకో మోబైల్ ఫోన్‌ను వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ ద్వారా అప్లై చేయడంతో ఫోన్‌ను గుర్తించి బాధితుడికి పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎస్సై తహసీనొద్దీన్ అందజేశారు.

పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

బెల్లంపల్లి, మార్చి 8 : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బజార్ ఏరియాలోని పుట్‌పాత్‌పై ఉన్న తాత్కాలిక దుకాణాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వచ్చిన వినతుల మేరకు ఆక్రమణల తొలగింపునకు మున్సిపల్ అధికారులు శనివారం శ్రీకారం చుట్టారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తొలగింపు ప్రక్రియ చేపట్టారు. కాంటా చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ఆక్రమణలు తొలగించారు. తాత్కాలిక, తోపుడు బండ్లను మార్కింగ్ చేసిన పరిధి అవతలికి తరలించారు. వన్‌టౌన్ పోలీసుల బందోబస్తుతో ఆక్రమణలను తొలగించారు.

రాజీయే రాజమార్గం

- మంచిర్యాల జడ్జి బోయ శ్రీనివాసులు
- 6200 కేసుల పరిష్కారం

మంచిర్యాలలో కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు

చెన్నూర్‌లో మాట్లాడుతున్న లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పీ.రవి

మంచిర్యాల అర్బన్, మార్చి 8:'రాజీ మార్గమే రాజమార్గం' పరిగణిస్తూ లోక్ అదాలత్ సంబంధిత కేసులు పరిష్కరించుకోవాలని మంచిర్యాల ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు సూచించారు. శనివారం జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు తెలిపారు. రాజీ కుదిరిన కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి డీ.రామ్మోహన్ రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్.సంపత్, మొదటి అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఉపనిషధ్వని, రెండవ అడిషనల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నిరోష మాట్లాడుతూ దాదాపు 6200 కేసుల పరిష్కారం, సైబర్ క్రేంకు సంబంధించి రూ.1.20 లక్షలు, బ్యాంకు రీకవరి కేసులు రూ.28 లక్షలు రీకవరి చేసినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

చెన్నూర్ కోర్టులో..

చెన్నూర్ టౌన్, మార్చి 8 : రాజీమార్గమే రాజమార్గమని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పీ.రవి పేర్కొన్నారు. చెన్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. మొత్తం 329 కేసులు కాగా, అందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 159, డబ్బులు రూ.4,97,700, బ్యాంక్ కేసులు 41, డబ్బులు రూ.28,80,814 పరిష్కారమయ్యాయి. 28 క్రిమినల్ కేసులు రాజీపడ్డారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు, బ్యాంక్ మేనేజర్లు, పోలీసులు తదితరులున్నారు.

లక్షెట్టిపేట, మార్చి 8:

లక్షెట్టిపేటలోని కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1082 కేసులను పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, ఏ జీ పీ సత్యం, న్యాయవాదులు భూంరెడ్డి, కోమిరెడ్డి సత్తన్న,పద్మ,రాజేశ్వర్, ప్రదీప్, రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ కోర్టులో..

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మార్చి 8; జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించినట్లు జిల్లా జడ్జి ఎంవీ రమేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే యువరాజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జే అనంతలక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ సివిల్ కేసులు, సైబర్ క్రైమ్, ఈ చలాన్, బ్యాంక్ పీఎల్ఎస్‌తో కలిపి 7402 కేసులకు గాను రూ.63,07,780ను అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

మందమర్రి మెప్మాకు స్త్రీనిధి అవార్డు

బహుమతులు అందజేస్తున్న స్త్రీనిధి రీజనల్ మేనేజర్ వెంకటరమణ

మందమర్రి, మార్చి 8: ఉత్తమ సేవలందించినందుకు గాను మందమర్రి మున్సిపాలిటీ మెప్మా ఈ ఆర్థిక సంవత్సరం స్త్రీనిధి అవార్డుకు ఎంపికైనట్లు స్త్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ తెలిపారు. శనివారం మందమర్రి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ మమత, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్

జైపూర్, మార్చి 8: మండలంలోని టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రావణి విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ సన్మానించారు. అనంతరం ప్రశంసా పత్రాన్ని అందించారు. శ్రావణిని ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో బాపురావుతో పాటు పంచాయతీ సిబ్బంది అభినందించారు.

ఆదివాసీలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

మాట్లాడుతున్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు కోట శ్రీనివాస్

వేమనపల్లి, మార్చి 8 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను పట్టించుకోకుండా నట్టేట ముంచుతున్నాయని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర నాయకుడు కోట శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని బొమ్మెన గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అటవీ ఉత్పత్తులపైన ఆదివాసీలకు ఎలాంటి హక్కులు లేకుండా చట్టాలను నీరుగారుస్తూ అటవీ సంరక్షణ చట్టం పేరుతో లక్షలాది ఎకరాలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ ఆదివాసీలకు అన్యాయం చేస్తుందన్నారు. తునికాకు సేకరణకు ఇప్పటి వరకు టెండర్లు పిలవకపోవడం శోచనీయమన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వకపోవడంతో ఆదివాసీలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పోడు రైతులకు బ్యాంకు రుణాలు అందించాలని, ఎఫ్ఆర్సీ కమిటీలు ఉన్న గ్రామాల్లో సర్వే చేసి అర్హులైన ఆదివాసీ గిరిజనుల భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాగాల రాజన్న, ఎర్ర పున్నం, నాయకులు రమేశ్, శంకర్, మల్లేశ్వరి, పార్వతి, మధు నయ్య, పుల్లయ్య, విజయ, మొండి, సాయి, తిరుపతి, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రామిక మహిళ లకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్

హాజీపూర్, మార్చి 8 : శ్రామిక మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, ఐఆర్‌టీయు రాష్ట్ర కార్యదర్శి జయరావ్ అన్నారు. 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని మండలంలోని ముల్కల్ల ఇటుక బట్టీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, మధునక్క, పద్మ, వెంకటమ్మ, పోచమ్మ, రాంచందర్, తిరుపతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి

- దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

సీసీసీ నస్పూర్, మార్చి 8: దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు అరికట్టాలని దళిత హక్కుల పోరాట సమితి డీహెచ్‌పీఎస్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి దేవి పోచన్న డిమాండ్ చేశారు. ఈ నెల 10 నుంచి 12 వరకు వేములవాడలో జరిగే డీఎచ్‌పీఎస్ రాష్ట్ర మహాసభకు సంబంధించిన కరపత్రాలను శనివారం సీసీసీ నస్పూర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు